ప్రజాశక్తి
శనివారం 9 ఆగస్టు 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఓటు హక్కును హరించే

ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించండి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం
- అనకాపల్లిలో పార్టీ ఆధ్వర్యాన నిరసన

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, తదితరులు

ప్రజాశక్తి - అనకాపల్లి

కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ తరహాలో దేశ వ్యాప్తంగా చేపట్టాలని చూస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యాన అనకాపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడారు. పౌరుల ఓటు హక్కును హరించే ఎస్ఐఆర్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. బీహార్‌లో ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా సమగ్రంగా సవరించాలంటూ ఎస్ఐఆర్‌ను ఎన్నికల కమిషన్ తెచ్చిందన్నారు. ఇప్పుడు ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా విస్తరింపచేయాలని భావిస్తోందన్నారు. ఓటర్ల జాబితాలను సవరించే పేరుతో ఇసి ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారాన్ని స్వాధీనం చేసుకుంటోందని పేర్కొన్నారు. ఇది ఎన్నికల కమిషన్ రాజ్యాంగ పరిధికి వెలుపల ఉన్న అంశమని చెప్పారు. ఓటర్ల జాబితా నుండి విదేశీయులను తొలగించాలనే నిరాధారమైన సాకుతో మైనారిటీలు, ఇతర ఎంపిక చేసిన గ్రూపులకు చెందిన వారికి, వలస కార్మికులకు ఓటు హక్కు లేకుండా చేయడానికి చూస్తున్నారని మండిపడ్డారు. బీహార్‌లో 65 లక్షల పైచిలుకు ఓటర్లను తొలగించారని అన్నారు. సుప్రీం కోర్టు ఎస్ఐఆర్ కోసం ఆధార్, ఓటర్ ఐడితో పాటు ఇతర ప్రభుత్వం జారీ చేసిన కార్డులను పరిగణలోకి తీసుకోవాలని చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో నడిచే కేంద్ర ఎన్నికల సంఘం తొలగించాలని చూస్తోందన్నారు. కోవిడ్ మహమ్మారికి ముందు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించిన ఎన్ఆర్‌సి ప్రక్రియనే దొడ్డిదారిన రహస్యంగా ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల కమిషన్ ద్వారా అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు బిజెపి నేతృత్వంలోని మిగతా 2లో..

విషమంగానే ఆ ముగ్గురి పరిస్థితి

- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ప్రభుత్వం
- విశాఖలో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన

చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్ బుక్కా వీధిలో గురువారం వెల్డింగ్ షాపులో గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ముగ్గురి పరిస్థితీ విషమంగానే ఉంది. శుక్రవారానికి వారి ఆరోగ్య స్థితిలో ఏమీ మార్పు కనిపించలేదు. ఈ పేలుడు ఘటనలో అక్కడికక్కడే ముగ్గురు చనిపోయిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన మధురవాడకు చెందిన ఎర్ర ఎల్లాజీ, చెంగలరావుపేటకు చెందిన ఇప్పిలి రంగారావు, వన్ టౌన్‌కు చెందిన డి.సన్యాసిరావు చికిత్స పొందుతున్నారు. వీరిలో సన్యాసిరావును మెరుగైన చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరికి కెజిహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మీడియాకు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన సమయంలో ఎంతటి తీవ్రమైన గాయాలతో ఆ ముగ్గురు ఉన్నారో శుక్రవారమూ అదే పరిస్థితి ఉందని తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరిహారం

ఈ పేలుడు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని నిర్ణయం తీసుకున్నారని, ఈ మేరకు అధికారులను సిఎం ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందుతోందని, వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

వార్త 8లో..

విశాఖ ఎంపీగా కొనసాగే నైతిక హక్కు మీకుందా ?

వార్త 2లో..

గంజాయిపై ఉక్కుపాదం

వార్త 4లో..

ఒకేసారి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుతున్న పోర్టు అధికారులు, విద్యార్థులు (ఫైల్ ఫోటో)

స్వచ్ఛతా అవార్డుల్లో పోర్టుకు ప్రథమ స్థానం

విపిటి మరో ఘనకీర్తి

వార్త మెయిన్‌లో..

సెప్టెంబర్ 13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టిరాజు ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను దీనిలో పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవాసదన్, విశాఖపట్నం లేదా 0891 - 2560414,2575046 ఫోన్ నంబర్లలో, vskpdlsa@yahoo.com,dlsa.vsp@gmail.com మెయిల్స్‌లో సంప్రదించాలని కోరారు.

మ్యాచ్‌ను వీక్షిస్తున్న క్రీడాభిమానులు, ఇన్‌సెట్‌లో ట్రోఫీతో రామ్మోహన్ నాయుడు, వెంకటేష్

అట్టహాసంగా ఎపిఎల్ ప్రారంభం

బ్యాటింగ్‌లో అదరగొట్టిన కాకినాడ కింగ్స్

వార్త మెయిన్‌లో..

మొదటి పేజీ తరువాయి..

ఓటు హక్కును హరించే.. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించండి

ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు పరచడంలో భాగస్వామిగా మారిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను విస్తరించాలని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న ఈ దాడిని ఎంత మాత్రమూ అనుమతించరాదన్నారు. కేంద్ర బిజెపి కూటమిలో భాగస్వామిగా ఉన్న టిడిపి, ఇతర పార్టీలు ఎస్ఐఆర్ గురించి తమ ఆందోళనలను వెళ్లబుచ్చినప్పటికీ, మన రాష్ట్రంలో మాత్రం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దీనిని అమలు చేయబోమనిగానీ, అడ్డుకుంటామనిగానీ ఏదీ చెప్పడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఈ ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రక్రియను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గనిశెట్టి సత్యన్నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో పంచాయతీల నిధులు జమ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడో విడత కేంద్ర ప్రభుత్వం 15 శాతం నిధులు రూ.1120 కోట్లు వెంటనే విడుదల కానున్నాయని, అవి సెప్టెంబర్ నెలాఖరులోగా పంచాయతీల ఖాతాలో జమ అవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విశాఖ జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సర్పంచుల ఖాతాలో జమ చేయకుండా సుమారు రూ.8669 కోట్లు దారి మళ్లించి పంచాయతీలను, సర్పంచులను భ్రష్టు పట్టించారని గుర్తు చేశారు. 2024- 25 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో విడత నిధులు రూ.1120 కోట్లు వెంటనే విడుదల చేసి సర్పంచుల ఖాతాలో జమ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌లకు వినతి పత్రం అందించామని వారు స్పందిస్తూ సెప్టెంబర్ నెలాఖరులోపల సర్పంచ్‌ల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వినోద్‌రాజు, ఉమ్మడి విశాఖజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, పంచాయతీరాజ్‌చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ లు పాల్గొన్నారు.

12న బీచ్ రోడ్డులో తిరంగా యాత్ర

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుతూ, దేశభక్తిని చాటిచెప్పేలా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాలను ఈ రోజు నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనూ జాతీయపతాకం ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ రోజు నుంచి 13 వరకు 'తిరంగా యాత్ర', 'తిరంగా సెల్ఫీలు', 'తిరంగా ట్రిబ్యూట్', 'తిరంగా మేళా' వంటి కార్యక్రమాలు జరుగుతాయని 12న ఉదయం 7గంటలకు బీచ్‌రోడ్డులో కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఎ వరకూ భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. థింసా, కోలాటం వంటి కళా రూపాల ప్రదర్శనతో తిరంగాయాత్ర జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు దేశ భక్తి గేయాలు, చిత్రలేఖనం,తిరంగా రంగోలి,వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. జివిఎంసి పరిధిలో పబ్లిక్ మోటివేషన్, అవగాహన కార్యక్రమాలకు యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ బాధ్యత వహిస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో జెడ్పీ సిఈఓ ఆధ్వర్యంలో గ్రామ, వార్డ్ సచివాలయ సిబ్బంది ఇంటింటా జాతీయ పతాకంతో సెల్ఫీలు తీసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు పర్యాటక,సాంస్కృతిక అధికారి సమన్వయం వహిస్తారని, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యమై కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాలను విరమించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని శుక్రవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జరిగిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ గత మంగళవారం హిందుస్తాన్ షిప్ యార్డ్ సిఎండి పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలు కార్మికవర్గానికి తీవ్ర ప్రతికూలమైనవిగానూ, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిబింబిచేవిగానూ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని మోడీ సర్కారు ఎలా ప్రైవేటుపరం చేస్తున్నదీ వివరించారు.

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుకోటి చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక్క హెచ్ఎస్ఎల్‌లోనే కాకుండా బిహెచ్ఇఎల్, విశాఖ స్టీల్‌ప్లాంట్ సహా అన్ని పరిశ్రమలలోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు పాల్గొన్నారు.

విశాఖ ఎంపీగా కొనసాగే నైతిక హక్కు మీకుందా ?

- శ్రీభరత్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గు నాయుడు సూటి ప్రశ్న
- వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పట్టించుకోకుండా ఆర్సెలార్ మిట్టల్‌పై ఆరాటమెందుకు ?

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి సొంత గనుల సాధనను పక్కనపెట్టి అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయదలిచిన ఆర్సెలార్ మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని ఆరాటపడుతున్న విశాఖ టిడిపి పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్‌కు ఎంపీగా కొనసాగే నైతిక హక్కు వుందా ? అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. విశాఖ ఉక్కుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సొంత గనులు కేటాయించకపోవడం వల్ల ప్లాంటు ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతోందన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు కేటాయించి విశాఖ ఉక్కుపైనే వివక్షత ఎందుకని అడిగారు. సొంత గనులు కేటాయించాలని దశాబ్దాల తరబడి విశాఖ ఉక్కు కార్మికులు, సంఘాలు, ప్రజలు పోరాడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విశాఖ ఉక్కుకు సొంత గనులు సాధిస్తామని ప్రజలకు వాగ్దానం చేస్తే వారు నమ్మి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎంపీగా శ్రీ భరత్‌ను గెలిపించారన్నారు. గెలిపించిన ప్రజల నమ్మకాన్ని ఆయన వమ్ము చేశారన్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనుల సాధన కోసం శ్రీ భరత్ చిత్తశుద్ధితో కృషి చేయకపోవడం శోచనీయమన్నారు. పైగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని టిడిపి పార్లమెంటు బృందంతో కలిసి అనకాపల్లి జిల్లాలోని ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు ఎన్ఎండిసి నుంచి ఇనుప ఖనిజం కేటాయింపు, పైపులైన్ క్లియరెన్సులు వేగవంతం చేయాలని కోరారన్నారు. ఇది సిగ్గుచేటని తెలిపారు. శ్రీభరత్‌కు, తెలుగుదేశం ఎంపీలకు విశాఖ ఉక్కు కంటే ఆర్సెలార్ మిట్టల్ అంటే ఎందుకు అంత ప్రేమో విశాఖ ప్రజలకు సమాధానం చెప్పాలని జగ్గునాయుడు డిమాండ్ చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను సొంత గనులు కేటాయించడం లేదు సరి కదా ప్లాంట్‌ను సెయిల్ విలీనం చేసే ప్రసక్తే లేదని, ఆర్ఐఎన్ఎల్‌లో 100 శాతం ప్రభుత్వ వాటాలను ఉపసంహరించుకునే నిర్ణయం ఇదివరకే జరిగి పోయిందని రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీ, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పార్లమెంట్‌లో ఇటీవల మరోసారి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అయినా రాష్ట్రానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి ఎంపీలు, విశాఖ ఎంపీ శ్రీ భరత్ నోరు విప్పలేదని విమర్శించారు.

రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని తరచూ ప్రకటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు విశాఖ ఉక్కును కాపాడడం కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ఏమున్నాయో చెప్పాలన్నారు. కేంద్రంలాగే రాష్ట్ర కూటమి నేతలకు విశాఖ ఉక్కు అంటే ఎందుకు వివక్షత ? అని జగ్గునాయుడు ప్రశ్నించారు. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు గనులు, పైపులైన్ల కోసం ఎందుకంత ఆరాటమన్నారు. మాటల్లో మాత్రమే విశాఖ ఉక్కుపై కూటమి నేతలు ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు. ఆచరణలో ప్లాంట్‌ను ప్రైవేటుకు ధారాదత్తం చేసే కుట్రలు కొనసాగిస్తున్నారని తెలిపారు. విశాఖ ఉక్కును, కార్మికులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నారన్నారు. వేల సంఖ్యలో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులను అర్ధాంతరంగా తొలగిస్తున్నారన్నారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు ద్రోహం చేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి, ప్రజలు, కార్మికుల ప్రయోజనాలే ముఖ్యమైతే విశాఖ ఎంపీ శ్రీ భరత్, కూటమి ప్రభుత్వం ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ కోసం ఆరాటం ఆపి, విశాఖ ఉక్కును సొంత గనులు సాధించాలి లేదా సెయిల్‌లో విలీనం చేయించాలని డిమాండ్ చేశారు.

చట్ట విరుద్ధంగా తొలగించిన ఐదు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లో పెట్టించాలన్నారు. ప్లాంట్‌లో ఖాళీగా ఉన్న ఆరు వేల పోస్టులను భర్తీ చేయించాలని, నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపివేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి - విశాఖకలెక్టరేట్ : బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేకంగా శ్రావణలక్ష్మి పూజలు నిర్వహించారు. 85 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా 20,025 మంది భక్తుల పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న వారికి దేవాలయం పూర్వపు చైర్మన్ కొల్లి సింహాచలం సమకూర్చిన 10 గ్రాముల వెండి విగ్రహాన్ని డ్రా ద్వారా కార్యనిర్వహణ అధికారి కె.శోభారాణి అందజేశారు. వరలక్ష్మి వ్రతం కావడంతో అమ్మవారిని స్వర్ణాభరణాలతో అలంకరించారు.

కీర్తిలాల్స్ జ్యూయలర్స్‌కు అవార్డ్

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్‌కి రిటైల్ జ్యూవెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ స్టోర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

పల్లా రాజీనామా చేయాలి

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పల్లా శ్రీనివాసరావు అనుచరుడు రౌతు శ్రీనివాసరావు ఓటమి తెలుగుదేశం పార్టీకి తీవ్ర అవమానమని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలోని కార్పొరేటర్లు క్రాస్ ఓటింగ్ వల్లే అధికార పార్టీ అభ్యర్థి ఓడిపోయినట్లు స్పష్టమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో పల్లా తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCILAL DISTRICT & SESSIONS JUDGE AT VISAKHAPATNAM
A.S.No.39/2024
Between:
Kovvuri Narasi Reddy ...Appellant
And:
Damodara Davasani ...Respondent
PUBLIC NOTICE
To.
The Respondent
Damodara Davasani,
S/o. Devadas, Hindu, Aged About 43 years, residing at D.No. D-9, 4th Floor, Villa Royal Apartment, Opp VUDA Children Theatre, Visakhapatnam.
Please take notice that the above named Appellant filed the above matter against respondent, against the judgment and decree of the lower Court. The Appellant filed the above petition to serve the notice to respondent by way of Publication. The above matter stands posted on 29-08-2025 at 10:30AM for your appearance, and on that day you are required personally or through advocate to attend before the Hon'ble Court at 10:30 AM, failing which the matter will be heard and determined in your absence as ex-parte as per law.
K.P.NAIDU
Advocate. Vsp.
Cell No.9848633496

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 33/2018 O.S 185/2012
Between:
Kamireddi Govinda ...DHR/Plaintiff
And :
Garapati Trinadh ...JDR/Defendant
వేలం ప్రకటన
పై నెంబరు అమలు బాకీ/వగైరాలు రాబట్టే నిమిత్తం JDR తాలూకా ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలం వేయు నిమిత్తం 25-8-2025న వాయిదా వేసి యున్నారు. అందువల్ల ప్రజానీకానికి అందరికీ తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తిని వేలంలో పాడుకోదలచిన వారు ఎవరైనా సదరు వేలంలో 25-8-2025న ఉదయం 10-30 నిమిషములకు పై కోర్టులో హాజరై వేలంలో పాల్గొని పాడుకోనవలెను.
షెడ్యూల్
విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో బలిఘట్టం రెవెన్యూలోని S.No. 34లోని Ex 1428 చదరపు గజాలు లేక 0.291/2 సెంట్లుకు హద్దులు
తూర్పు : సర్వే సరిహద్దు నెం. 36
దక్షిణం : సర్వే సరిహద్దు నెం. 36
పడమర: సర్వే సరిహద్దు నెం. 32, 33
ఉత్తరం : చావా సాంతకుమారి మరియు రోడ్డు
మార్కెట్ విలువ - 38,55,600/-
DHR విలువ - 10,00,000/-
అమీను విలువ - 13,00,000/-
JDR విలువ - దాఖలు చేయలేదు.
నర్సీపట్నం
తేది.8-8-2025
K.APPALA NAIDU
ADVOCATE
NARSIPATNAM

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 26/2017 O.S 184/2012
Between:
Eetamsetti Ramakrishna ...DHR/Plaintiff
And :
Garapati Trinadh ...JDR/Defendant
వేలం ప్రకటన
పై నెంబరు అమలు బాకీ/వగైరాలు రాబట్టే నిమిత్తం JDR తాలూకా ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలం వేయు నిమిత్తం 25-8-2025న వాయిదా వేసి యున్నారు. అందువల్ల ప్రజానీకానికి అందరికీ తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తిని వేలంలో పాడుకోదలచిన వారు ఎవరైనా సదరు వేలంలో 25-8-2025న ఉదయం 10-30 నిమిషములకు పై కోర్టులో హాజరై వేలంలో పాల్గొని పాడుకోనవలెను.
షెడ్యూల్
విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో బలిఘట్టం రెవెన్యూలోని S.No. 34లోని Ex 1428 చదరపు గజాలు లేక 0.291/2 సెంట్లుకు హద్దులు
తూర్పు : సర్వే సరిహద్దు నెం. 36
దక్షిణం : సర్వే సరిహద్దు నెం. 36
పడమర: సర్వే సరిహద్దు నెం. 32, 33
ఉత్తరం : చావా సాంతకుమారి మరియు రోడ్డు
మార్కెట్ విలువ - 38,55,600/-
DHR విలువ - 10,00,000/-
అమీను విలువ - 13,00,000/-
JDR విలువ - దాఖలు చేయలేదు.
నర్సీపట్నం
తేది.8-8-2025
K.APPALA NAIDU
ADVOCATE
NARSIPATNAM

మహారాజశ్రీ విశాఖపట్నం అదనపు కుటుంబ న్యాయమూర్తి న్యాయస్థానంలో
ఎఫ్.సి.ఓ.పి 617/2025
బిట్వీన్ :
ముప్పల అనురాధ ....పిటీషనర్
మరియు :
ముప్పల ప్రవీణ్ కుమార్ ...రెస్పాండెంట్
నోటీస్ టు రెస్పాండెంట్
To
ముప్పల ప్రవీణ్ కుమార్ S/o రాజారావు వయస్సు 39 సంవత్సరాలు, డోర్ నెం. 50-9-11/4, సాయిబాబా స్ట్రీట్, గొల్ల వీధి, ఆధార్ నెం.2414 4368 9745, మొబైల్ నెంబర్. 7989894069, డి.ఎస్.సి ఉద్యోగి, సీతమ్మ పేట, విశాఖపట్నం-530016.
ప్రత్యుమ్నాయ నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్, రెస్పాండెంట్ అయిన మీపై విడాకుల కేసు దాఖలు చేసియున్నారు. మీ చిరునామా కి కోర్టు వారు నోటీసులు పంపిన మీరు కావాలని అందుకోలేదు. అందువలన కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రత్యుమ్నాయ నోటీస్ క్రింద మీ హాజరు కొరకు ఈ నోటీస్. పైన పేర్కొన్న గౌరవ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేది.12-09-2025కి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గాని, మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గాని పైన పేర్కొన్న కోర్టులో తేది.12-09-2025న ఉదయం. 10.30. గంటలకు హాజరై మీ యొక్క సమాధానం దాఖలు చేసుకొనవలెను. మీరు గైర్హాజరైనట్లయితే మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరు అని తెలియపరచడమైనది.
(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
S.V.G.S.S. Prakash Rao,
BAGADI TULASI DAS
Advocates, Visakhapatnam.
Mob.7842657689.

ఎటు చూసినా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులే...

ఇలాగైతే.. ఎలా సాధ్యం.. ఎకో వైజాగ్!

- విచ్చలవిడిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం
- మహానగరంలో మచ్చుకైనా కానరాని నిషేధం
- కొరవడిన సమన్వయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మహానగరి విశాఖలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, ఎకో వైజాగ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయం పూర్తిస్థాయిలో ఆచరణలో విఫలమైందనే చెప్పాలి.నగర పరిధిలో ప్లాస్టిక్‌కు నిషేధించినట్లు విస్తృతంగా ప్రచారం, అవగాహన కల్పిస్తున్నప్పటికీ, ఎక్కడికక్కడే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు దర్శనమిస్తున్నాయి. 120 మైక్రాన్ల కంటే తక్కువ దళసరి ఉన్న ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినా క్యారీ బ్యాగ్‌లు, ప్లేట్లు, టీ కప్పులు, చెవిలో పెట్టే దూది పుల్లలు, డ్రింక్స్, కొబ్బరిబోండాలు తాగే స్ట్రాలు, పుట్టిన రోజు వేడుకల్లో కేక్‌లను కట్ చేసేందుకు వాడే చాకులు, ఇలా ఒక్కటేమిటి ఎక్కడికక్కడే నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు బహిరంగంగానే మార్కెట్లలో నిత్యం దర్శనమిస్తూనే ఉన్నాయి.

ప్రచారం ఘనం..

ఆచరణ అంతంత మాత్రం

'సే నో టు ప్లాస్టిక్' హ్యాండ్ బుక్స్ విడుదల చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రైతు బజార్లు, మార్కెట్లలో ప్రత్యామ్నాయ వస్తువులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని జివిఎంసి అధికార యంత్రాంగం గుప్పిస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు ఎక్కడా పొంతన కనిపించడం లేదు. ప్లాస్టిక్ సంచులు నియంత్రణతోపాటు, ప్రత్యామ్నాయం చూపడంలో అధికారుల వైఫల్యం, నిఘా పెట్టి కఠినచర్యలు చేపట్టడంలో నిర్లిప్తత సర్వాన్ని ప్లాస్టిక్‌మయం చేస్తోందనడం అతిశయోక్తి కాదనే చెప్పాలి.

పర్యావరణం , ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణం, ఆరోగ్యం, వాయు,నీటి కాలుష్యంపై గణనీయమైన ప్రభావం చూపుతోందనే చెప్పాలి. 5 మిల్లీమీటర్ల కంటే చిన్నవైన మైక్రో ప్లాస్టిక్ వస్తువులు ఆహారం, గాలి, నీరు ద్వారా శరీర అవయవాల్లోకి మనకు తెలియ కుండానే ప్రవేశిస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫలితంగా అనేక శారీరక, మానసిక రుగ్మతలు, సంతానోత్పత్తి సమస్యలు, చర్మ వ్యాధులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తున్నాయంటున్నారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులతో సముద్ర జలాలే కాదు, నదులు, సరస్సులు, భూగర్భ జలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. తరాలు మారినా, ప్లాస్టిక్ అవశేషాలు అన్నింటా అలాగే ఉండిపోతాయని, ప్రపంచానికే ఇది పెనుసవాల్‌గా పరిణమిస్తోందని హెచ్చరికలు చేస్తున్నా ఎవరికీ పట్టని వైనం. ఇప్పటివరకు అవగాహనకు పరిమితమైన ప్రభుత్వం, అధికారయంత్రాంగం, కఠినచర్యలు చేపడితేగానీ ప్లాస్టిక్‌నుపారదోలడం కష్టమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

పటిష్ట చర్యలు తీసుకోవాలి

ప్లాస్టిక్ వస్తువులు, సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేధించేలా జివిఎంసి అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ అనర్థాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి. అవసరమైతే కఠినచర్యలు చేపట్టయినా ప్లాస్టిక్‌ను నియంత్రించాలి.

-కె శ్రీనివాస్, సామాజిక కార్యకర్త, బ్యాంక్ కాలనీ, భీమిలి

రైతుబజారు, మార్కెట్‌లో ఎవరి చేతిలో చూసినా ప్లాస్టిక్ సంచులే

ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ

సముద్రంలో చేపలు పట్టేందుకు వేసిన వలలో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువగా వస్తున్నాయి.బీచ్ సందర్శకులు తిను బండారాలు తెచ్చే ప్లాస్టిక్ సంచులను తీరంలో పడేస్తున్నారు. వాటిని అరికట్ట కుంటే భవిష్యత్‌లో వలలకు చేపలు చిక్కే పరిస్థితి ఉండకపోవచ్చు.

– వి పరదేశి, మత్స్యకారుడు, బోయివీధి, భీమిలి.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

మదపాడ రాము (ఫైల్

ప్రజాశక్తి-ఆనందపురం : గండిగుండం జాతీయ రహదారి వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గండిగుండం గ్రామానికి చెందిన మదపాడ రాము (66) దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలివి. కోరమండల్ పెయింట్స్ కంపెనీలో కార్మికునిగా పనిచేస్తున్న రాము, శుక్రవారం ఉదయం 5.50 గంటల సమయంలో తన పెద్ద కుమార్తె వరలక్ష్మి ఇంటికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న సమయంలో పెందుర్తి నుండి ఆనందపురం వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు, శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో రాము అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు రాముకు భార్య దేవుడమ్మ, నలుగురు వివాహితులైన ఆడపిల్లలున్నారు. ఇటీవలే గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థతకు గురైన దేవుడమ్మను అతని భర్త రాము జాగ్రత్తగా చూసుకునే వాడని, ఇపుడు ఆయన మరణంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అందిన సమాచారం మేరకు ప్రమాదస్థలికి చేరుకున్న ఆనందపురం ట్రాఫిక్, హైవే పోలీసులు, మృతదేహాన్ని పోస్టుమార్టానికి భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సిఐ సిహెచ్ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ పందిరి శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బోరు ఆక్రమించి అక్రమ నిర్మాణం

బోరును కలిపేస్తూ ప్రహరీ నిర్మాణం

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని లొడగలవానిపాలెం ఎస్సి. కాలనీలో మంచినీటి బోరును ఆక్రమించి సాగిస్తున్న అక్రమ ఇంటి నిర్మాణంపై స్థానిక నివాసి బి.ఉమాలక్ష్మి మండల తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు. సర్వే నంబరు 281పిలో బుసర్ల లక్ష్మికి ప్రభుత్వం కేటాయించిన స్థలంతోపాటు ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆక్రమించి దాదాపు 11 సెంట్లలో ఇల్లు నిర్మిస్తున్నారన్నారు. ఈ క్రమంలో అక్కడున్న బోరును కూడా ప్రహరీలో కలిపేసుకుని నిర్మాణం చేస్తున్నారని, ఇప్పటికే బోరు చుట్టూ ఉన్న దిమ్మ, ప్లాట్‌ఫాంను ధ్వంసం చేశారన్నారు. దీంతో బోరును వినియోగించుకోలేని పరిస్థితి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

చెక్‌డ్యాం నిర్మించాలి

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక గోస్తనీ పాత వంతెన వద్ద చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టాలని టిడిపి నాయకులు పూసర్ల రామారావు సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.చెక్ డ్యాం నిర్మాణంతో గోస్తనీ నీరు వృథాగా సముద్రంలో కలవకుండా అడ్డుకట్ట వేయొచ్చన్నారు.

డ్రెయినేజీ లేక ఇక్కట్లు

- రోడ్డు వెంబడి మురుగునీరు
- గనగళ్ల వీధిలో జనం అవస్థలు

గనగళ్ళ వీధిలో రోడ్డు వెంబడి పారుతున్న మురుగు నీరు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు గనగళ్ళ వీధిలో సిమెంట్ రోడ్డు వెంబడి ఒకవైపు డ్రైనేజీ లేకపోవడంతో తరచూ మురుగు నీటి సమస్యతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ వీధిలో వాడుక, వర్షపు నీరు సిమెంట్ రోడ్డుపై నుంచి ప్రవహిస్తుండడంతో అటుగా రాక పోకలు సాగించేవారు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. వాహనాలు వెళ్ళే సమయంలో దుర్గంధమైన మురుగునీరు పాదచారులపై తుళ్లుతోందన్నారు. సిసి రోడ్డు వెంబడి రెండోవైపు డ్రైనేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై స్థానిక వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ నూకరాజు వద్ద ప్రజాశక్తి శుక్రవారం ప్రస్తావించగా సిసి రోడ్డు వెంబడి కాలువ నిర్మాణానికి జివిఎంసి ఒకటో జోన్ అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలు చేశారని, త్వరలో కార్యరూపం దాలుస్తాయన్నారు.

న్యాయ ఐక్యతకు కృషి చేద్దాం

జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-సీతమ్మధార. : వివిధ కళారూపాల్లో విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి జన విజ్ఞానం, చైతన్యమే జన విజ్ఞానవేదిక లక్ష్యమని జెవివి జాతీయ అధ్యక్షులు వీ బ్రహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఒపిఎసి, జెవివి సంయుక్త ఆధ్వర్యాన 'భావ తరంగం వైజాగ్-2025' దేశానికి న్యాయం ఐక్యత అంశంపై మాట్లాడారు. సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రజల న్యాయ ఐక్యత కోసం అందరూ కృషి చేయాలన్నారు. కులం మతం లేని సమాజ స్థాపనకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ 'గాంధీయవాదం రాజకీయ ప్రాముఖ్యత' అంశంపై మాట్లాడుతూ గాంధీజీ భావాలను ప్రతిఒక్కరూ తప్పకుండా తెలుసుకోవాలన్నారు. గాంధీజీపై రెండు పుస్తకాలు, 175 కథలు గాంధీపై రాశానన్నారు. అహింసా మార్గంలో స్వాతంత్ర్యసాధనకు ఉద్యమించిన గాంధీజీని నాడు ప్రపంచ మేథావులే కొనియాడారని, నేడు కొందరు తప్పుడు వదంతులు ప్రచారం చేయడం విచారకరమన్నారు. ఒపిఎసి వ్యవస్థాపకులు ప్రియాంక దండి మాట్లాడుతూ మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు జన విజ్ఞాన వేదికతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. దామోదరం సంజీవయ్య లా వర్సిటీ మాజీ విసి సత్యనారాయణ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ విసి జార్జివిక్టర్, కృష్ణాజీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు విజయ్‌చందర్ పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ఆటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రజాశక్తి- ఆనందపురం : కర్ణాటక రాష్ట్రం బెల్గావిలో ఈ నెల 7న జరిగిన విద్యాభారతి జోనల్ స్థాయి హ్యాండ్‌బాల్ , మళ్ళాఖంబ్ క్రీడా పోటీల్లో గుడిలోవ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హ్యాండ్‌బాల్ అండర్-17 బాలురు, బాలికలు అలాగే అండర్-14 బాలురు ద్వితీయస్థానం సాధించారు. మళ్ళాఖంబ్ అండర్-, 14, 17 రెండు విభాగాల్లోనూ బాలురు, బాలికలు విజేతలుగా నిలిచారు. హ్యాండ్‌బాల్ అండర్ 14, 17 విభాగాల నుంచి చెరో 12 మంది, అలాగే మళ్ళాఖంబ్ అండర్ 14, 17 విభాగాల నుండి చెరో 12 మంది విద్యార్థులు విద్యాభారతి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఇటి. శ్రీనివాసరావు తెలిపారు.క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తోపాటు పలువురు అభినందించారు.

జగదల్‌పూర్ రైల్వే స్టేషన్ తనిఖీ

ఈస్టుకోస్ట్ రైల్వే డివిజన్ పరిధిలోని జగదల్‌పూర్ స్టేషన్‌ను డిఆర్‌ఎం లలిత్ బోహ్రా శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లు, ప్రయాణికుల సౌకర్యాలు, అమృతభారత్ కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, సూచనలు చేశారు. (ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ)

ల్యాండ్ పూలింగ్ పేరిట భూదోపిడీ

- రైతుల భూములతో ప్రభుత్వమే రియల్ వ్యాపారం
- వైసిపి సర్కార్ బాటలోనే కూటమి ప్రభుత్వం
- సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ గంగారావు ధ్వజం

ప్రజాశక్తి- ఆనందపురం : ల్యాండ్ పుల్లింగ్ పేరుతో పేద రైతుల సాగుభూములను లాక్కొని, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని సిపిఎం నేత, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు విమర్శించారు. శుక్రవారం మండలంలోని శొంఠ్యాం పంచాయతీ మిందివానిపాలెం, కణమాం పంచాయతీ గోరింట, భీమన్నదొర పాలెం, గిడిజాల, తంగుడుబిల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ల్యాండ్ పూలింగ్ భూములను పరిశీలించారు బాధిత నిర్వాసితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ, గత వైసిపి హయాంలోనూ వందల ఎకరాల సాగుభూములను లాక్కొని రియల్ఎస్టేట్ వ్యాపారం చేశారని, ఇపుడు అదేబాటలో కూటమి ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో సాగుభూములను నాశనం చేస్తున్నారన్నారు.

గిడిజాల రెవెన్యూ సర్వే నంబర్ 258లో 309.18 ఎకరాలు, గోరింటలో సర్వే నంబర్ 108లో 198.31 ఎకరాలు, శొంఠ్యాంలో సర్వే నంబర్ 347/పి 251.55 ఎకరాలు, భీమన్నదొరపాలెంలో సర్వే నంబర్ 1లో 122.53 ఎకరాలు, పద్మనాభం మండలం కొవ్వాడలో 250.52 ఎకరాలు, అనకాపల్లి జిల్లా సబ్బవరంలో 175.42 ఎకరాలు, బాట జంగాలపాలెంలో 141.01 ఎకరాలు, ఎ.సిరసపల్లిలో 371.75 ఎకరాలు, నాల్లరేగుడిపాలెంలో 27.37 ఎకరాలు, పైడివాడ అగ్రహారంలో 28.14 ఎకరాలు, తగరంపూడిలో 4 ఎకరాలు, విజయనగరం జిల్లా డెంకాడలో 20.41 ఎకరాలు, భోగాపురం మండలం రావాడలో 5 ఎకరాలు ఇలా ఉమ్మడి విశాఖతోపాటు సమీప విజయనగరం జిల్లాలోనూ ల్యాండ్పూలింగ్ పేరుతో వందల ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందన్నారు.

ఆయా భూములకు సంబంధించి ప్రజా భిప్రాయ సేకరణకు ఇప్పటికే గ్రామసభల షెడ్యూల్ ఖరారు చేసిందన్నారు. వచ్చేనెల 4న కొవ్వాడ, 6న గిడిజాల, 9న గోరింట, 11న భీమన్నదొరపాలెంలో గ్రామసభలు నిర్వహించి, అక్టోబర్ 3 నుండి 18 వరకు విచారణ తంతు నిర్వహించి, భూములను లాక్కొనే కుట్రను అధికారికంగా చేస్తున్నారన్నారు. ఇలా సేకరించిన రైతుల భూములను అమ్మి విశాఖ మెట్రో రైలుకు నిధులు సమకూర్చాలని ప్రభుత్వం యోచిస్తోందని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో పంటపొలాలు, తోటలను ధ్వంసం చేసి, పర్యావరణాన్ని నాశనం చేసి ప్రభుత్వమే దోపిడీ చేస్తోందని విమర్శించారు. భూదోపిడీకి వ్యతిరేకంగా రైతులు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని, సిపిఎం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్. మూర్తి ల్యాండ్ పూలింగ్ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సిపిఎం నేత గంగారావు

అపారిశుద్ధ్యంతో అవస్థలు

సేవానగర్లో బ్లాకల మధ్య చెత్తాచెదారం

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి ఆరో వార్డు సేవానగర్ కాలనీలో బ్లాకుల మధ్య అపరిశుభ్రతతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. బ్లాక్ల మధ్య ఖాళీప్రదేశంలో ఇరువైపుల నుంచి విసిరిపారేస్తున్న వ్యర్థాలు పేరుకుపోయి, రోజుల తరబడి తొలగించే పరిస్థితులు లేకపోవడంతో పారిశుధ్యం క్షీణించి దోమలకు ఆవాసంగా మారుతోంది. దీంతోవిష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. బ్లాకు-19లోని ఒక యువకుడు తీవ్రజ్వరంతో బాధ పడుతూ, స్థానికంగా ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ నయం కాకపోవడంతో కెజిహెచ్కు తరలించామని స్థానికులు అంటున్నారు. బ్లాక్ల మధ్య శుభ్రత లేక దుర్గంధం, దోమల బెడదతో అల్లాడిపోతున్నామని ఇప్పటికైనా జివిఎంసి శానిటేషన్ విభాగం స్పందించి, పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు. బ్యాక్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయాలని వేడుకుంటున్నారు.

నానో పార్టికల్స్తో బహుళ ప్రయోజనాలు

గీతంలో ఎన్సిఎల్.శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్

మాట్లాడుతున్న ఎన్సిఎల్.శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-మధురవాడ : ఎలక్ట్రానిక్స్, ఆప్టికల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలకు అవసరమైన నూతన ఆవిష్కరణలకు మెటల్ నానోపార్టికల్స్ దోహదపడుతూ బహుముఖ ప్రయోజనకారిగా నిలుస్తున్నాయని నేషనల్ కెమికల్ లేబొరేటరీ(ఎన్సిఎల్) శాస్త్రవేత్త, నానో పరిశోధనా కేంద్రం డైరక్టర్ డాక్టర్ బిఎల్వి.ప్రసాద్ అన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ, మెటల్ నానో పార్టికల్స్ వినియోగం వైద్య, పర్యావరణ, శక్తి ఉత్పాదక రంగాలలో పెరుగుతోందన్నారు నూతన పదార్థ విజ్ఞానంపై పరిశోధక విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్.ఎస్.అనంత రామకృష్ణ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.వేదవతి, కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ అంజలీరూ, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ విడిఎన్.కుమార్ పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి -గాజువాక: జివిఎంసి ఆరోజోన్, గాజువాక పరిధిలోని పలువార్డుల్లో ఈనెల 9న జివిఎంసి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని గాజువాక జోన్ నీటి సరఫరా విభాగం అధికారులు తెలిపారు. సుందరయ్యకాలనీలోని 10 ఎంజిడి మంచినీటి శుద్ధి కర్మాగారంలో విద్యుత్ సంబంధిత సమస్యలపై రెండు రోజులుగా నిర్వహణ, మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం జోన్ పరిధిలోని 64, 65, 70, 71, 72, 73, 74, 76 వార్డుల్లో నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆయావార్డుల పరిధిలోని ప్రజలంతా గమనించాలని, జివిఎంసి తాగునీటి సరఫరా విభాగానికి సహకరించాలని కోరారు. తాగునీరు, ఇతర నీటి అవసరాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. జివిఎంసి ద్వారా ఇతర మార్గాల్లో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

విద్యుత్ స్మార్ట్మీటర్లను తిప్పికొట్టండి

సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల నిరసన : ప్రజావగాహనకు విస్తృత ప్రచారం

గాజువాకలో ర్యాలీలో మాట్లాడుతున్న రాంబాబు

ప్రజాశక్తి- గాజువాక : అదానీ స్మార్ట్మీటర్లను వ్యతిరేకిస్తూ, గాజువాక సిఐటియు ఆధ్వర్యంలో విశ్వేశ్వరాయనగర్లో శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. స్మార్ట్మీటర్ల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం.రాంబాబు మాట్లాడుతూ, అదానీ స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించేందుకు వచ్చేవారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ట్రూఅప్, ఇంధన సర్దుబాటు అంటూ విపరీతంగా పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంతో అల్లాడుతున్న వినియోగదారులకు, స్మార్ట్మీటర్లు వస్తే తీవ్రనష్టం తప్పదన్నారు. ఎ.లోకేశ్వరరావు, ఆటోనగర్ కార్మికులు, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ములగాడ: అదానీ స్మార్ట్మీటర్లను వ్యతిరేకిస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మారుతీ జంక్షన్ శరత్చటర్జీ ఆల్ సైట్ వద్ద సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి ప్రజలపై విపరీతమైన విద్యుత్ఛార్జీల మోపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

సక్రమంగా ఉన్న మీటర్లను మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని వచ్చిన వారిని ప్రశ్నించి, తిప్పిపంపాలన్నారు. యూనియన్ అధ్యక్షులు పి పైడిరాజు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో జోన్ నాయకులు ఎ.సత్యారావు ముఠా కార్మిక సంఘం యూని యన్ కార్యదర్శి వై.రాజబాబు బి. సన్యాసి నాయుడు, కె.పరదేశినాయుడు, కె.కృష్ణ, సిహెచ్. నాయుడు, డి శ్రీరామ్మూర్తి, గణేష్ రామారావు, ఎంఎస్. రావు, ఎల్.రామారావు, బి.ముత్యాలు పాల్గొన్నారు.

ములగాడలో సిఐటియు ఆధ్వర్యాన నిరసన

జాతీయ క్రీడా దినోత్సవ పోటీలకు ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -ఆనందపురం: జాతీయ క్రీడా దినోత్సవ పోటీల్లో విశాఖపట్నం జిల్లాకు ప్రాతినిధ్యం వహించే గౌరవం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దక్కింది. ఉమ్మడి ఎస్ఎపి సమగ్ర క్రీడా సముదాయంలో జరిగిన ఎంపిక పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన పలువురు యువ క్రీడాకారులు జిల్లా స్థాయి వేదికపై ప్రతిభను చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఖోఖోల బి. హర్ష, హేమంత్, గౌతమ్, 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచిన చరణ్, 3వ స్థానంలో ఎం. శ్రీను, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటిస్థానంలో నిలిచిన లక్ష్మణ్, 800 మీటర్ల పరుగులో తృతీయస్థానంలో నిలిచిన గణేష్, లాంగ్ జంప్లో కిరణ్, వినయ్ జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చి సిద్ధం చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జిలతో పాటు విద్యార్థులను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపి, జిల్లా స్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

గంజాయిపై ఉక్కుపాదం

ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ

ప్రజాశక్తి - ఆరిలోవ : కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తూ, సమాజాన్నే బలహీనపరుస్తున్న గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) ఛీఫ్ ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖ కేంద్రకారాగారాన్ని సందర్శించారు. అక్కడ గంజాయి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో మాట్లాడారు. ఆర్థిక అవసరాల కోసం గంజాయి కేసుల్లో ఇరుక్కుని, కుటుంబాలకు దూరంగా జైళ్లలో మగ్గిపోతున్నా మని పలువురు ఖైదీలు ఆవేదన వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత గంజాయికి దూరంగా స్వచ్ఛమైన జీవనం గడపాలని ఐజి వారికి సూచించారు. అనంతరం విలేకర్లతో ఐజి రవికృష్ణ మాట్లాడుతూ, విశాఖ సెంట్రల్జైలులో 1800మంది ఖైదీలు ఉంటే వారిలో వెయ్యిమందికి పైగా గంజాయి కేసుల్లో ఇరుక్కున్నవారే ఉన్నారన్నారు. గంజాయి స్మగ్లర్లపై దృష్టిపెట్టి, నామరూపాల్లేకుండా చేయడమే లక్ష్యంగా ఈగల్ పనిచేస్తోందన్నారు. అల్లూరి జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని, ప్రత్యామ్నాయ పంటలకు సాగుచేసే గిరిజన రైతులకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు గంజాయి కేసుల్లో పట్టుబడితే కఠినమైన జైలుశిక్షలతోపాటు వారి ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వ సంక్షేమం కట్ చేస్తామన్నారు.

ఇటీవల ఉమ్మడి జిల్లాలో పట్టుబడిన గంజాయి కేసులన్నీ ఒడిశా నుంచి వచ్చేవేనని, వాటిని పూర్తిగా నియంత్రించేందుకు 85అంతరరాష్ట్ర చెక్పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. కాలినడకన ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు విద్యార్థులు, యువతను దూరం చేసేందుకు విస్తృత అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్‌లోనూ ఈగల్ ద్వారా వీటిని కొనసాగిస్తామన్నారు.

గంజాయి ఖైదీలతో మాట్లాడుతున్న ఐజి రవికృష్ణ

విద్యాలయాలకు వంద మీటర్ల దూరంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు లేకుండా కఠిన చర్యలు చేపడతామన్నారు. గంజాయి,డ్రగ్స్కు రాష్ట్రంలో సుమారు 850 హాట్ స్పాట్స్ గుర్తించామని, ఆయాప్రదేశాల్లో గట్టి నిఘా ఉంటుందన్నారు. సమావేశంలో సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎం.మహేష్బాబు, ఉప పర్యవేక్షణాధి కారులు ఎస్.సాయిప్రవీణ్, సిహెచ్ సూర్య కుమార్, జైలర్స్, ఈగల్ ఇన్స్పెక్టర్ కల్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గారూ.. కాలుష్య నియంత్రణ మాటేంటి?

★ వైద్య శిబిరాలు పెడితే సరిపోతుందా?

★ అడ్డగోలు క్రషర్లతోనే సమస్య

★ వాటిని నియంత్రించాలంటూ మొర

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లిని పట్టిపీడిస్తున్న సమస్యల్లో అతిపెద్ద సమస్య క్వారీ క్రషర్ల కాలుష్యం అంటే ఆశ్చర్యం లేదు. మండలంలో ఎవరిని అడిగిన టక్కున చెప్పే సమాధానం ఇదే. అలాంటి కాలుష్యాన్ని నియంత్రిస్తున్నారా అంటే ప్రశ్నార్థకమే. ఈ కాలుష్యం బారిన పడి ఎందరో కిడ్నీ వ్యాధిగ్రస్తులవుతున్నారు.

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఇటీవల ఉచిత కిడ్నీ వైద్య శిబిరాలు నిర్వహించడంపై ప్రజలు ప్రశంసిస్తున్నారు. బవులవాడ, మార్టూరు తదితర గ్రామాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో అధికారులు వైద్య అధికారులను సమన్వయం చేశారు. సమస్యను గుర్తించి ప్రజలకు అండగా నిలవాలన్న భావన నాయకుడిగా ఎమ్మెల్యే కొణతాల ముందుకు రావడం అభినందనీయమే.

అయితే ఈ వ్యాధులకు కారణమైన క్వారీ క్రషర్ల కాలుష్య నియంత్రణపై చర్యలు ఏమిటనేదే ప్రశ్న. ఈ సమస్య ఇప్పటిది కాదు. స్వయంగా శిబిరాల్లో కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ క్రషర్ల కాలుష్యంతోనే ఇదంతా అని చెప్పారు. ఇది కొత్త విషయం కానే కాదు. అనకాపల్లి పరిసరాల్లో ఉన్న అనేక క్రషర్లు నిబంధనలను పాటించకుండా, మోటారు శబ్ధాలతో, దుమ్ము ధూళితో ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నాయి. ఈ కాలుష్యమే ప్రధానంగా కిడ్నీ వ్యాధులకు, శ్వాస సంబంధిత సమస్యలకు కారణమవుతోందని ప్రజలు ఎన్నోసార్లు గుగ్గోలు పెట్టారు కూడా.

నల్లరాయి క్రషర్లు

క్రషర్ల కాలుష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తానే స్వయంగా చెప్పిన నేపథ్యంలో అడ్డగోలు క్వారీ, క్రషర్ల నిర్వహణకు చెక్ పెడతారా లేదా అన్నది మీమాంస. ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రామాణిక చర్యలు తీసుకుంటారా? అన్నదే ఇప్పుడు ప్రజల్లో ఎదురయ్యే ప్రశ్న. వైద్య శిబిరాలు ఒక తాత్కాలిక పరిష్కారం. కాని దీర్ఘకాలికంగా ప్రజల ఆరోగ్యం రక్షించాలంటే, కాలుష్యాన్ని నియంత్రించడమే అసలైన చర్య. కాలుష్య స్థాయిని పరీక్షించే స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేయాలని, నిబంధనలు పాటించని క్రషర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజలతో కూడిన పర్యావరణ భద్రతా బృందాన్ని ఏర్పాటు చేయాలని వంటి డిమాండ్లు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. వైద్యం కంటే నివారణ మిన్న అన్న నానుడికి కట్టుబడి ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కిడ్నీ వైద్య శిబిరాన్ని సందర్శించిన కొణతాల (ఫైల్‌ఫొటో)

క్రషర్ల కాలుష్యంతో కిడ్నీ వ్యాధులు

మండలంలో చాలా క్రషర్లు ఉన్నాయి. చాలా మట్టుకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. గాలిలో దుమ్ము ధూళి చేరిపోయి గ్రామస్తుల్లో కిడ్నీ వ్యాధి వంటివి వస్తున్నాయి. అధికారులు నాయకులు తెలిసినా పట్టించుకోవడం లేదు.

- చెక్క రాంబాబు, క్వారీ కార్మిక యూనియన్ అధ్యక్షులు, అనకాపల్లి

పల్లా శ్రీనివాస్‌తో టిడిపి మండల అధ్యక్షులు బాబీ

టిడిపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన బాబీ

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును గాజువాకలోని ఆయన నివాసంలో అనకాపల్లి మండల టిడిపి అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబి) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనకాపల్లి మండలం 98శాతం పూర్తి చేసినందున బాబీని అభినందించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వంలో టీడీపీ శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులను వారి దృష్టికి తీసుకువెళ్ళామని బాబీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు.

కాలువ అభివృద్ధికి రూ.16 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-కోటవురట్ల : మండలంలో పాములవాక గ్రామంలో తాండవ కాలువ ఊట, మిగులు జలాలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు కాలువ లైనింగ్ పనులకు రూ.16 లక్షల మంజూరైనట్లు తాండవ కాలువ వైస్ చైర్మన్ భాస్కర్‌రావు తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి అనిత చొరవతో నిధులు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో జేఈ శ్యామ్ కుమార్, కాలువ డైరెక్టర్ రామచంద్ర పాల్గొన్నారు.

దళిత యువకునిపై దాడి హేయం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండిస్తున్నామని టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పేర్కొన్నారు. స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదని, ఇది దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనమని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలను సృష్టిస్తున్నాడ చెప్పడానికి స్పష్టమైన ఆధారమని పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

పూడిమడక మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ మృతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని పూడిమడక మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ భర్త చేపల వెంకటరమణ శుక్రవారం పూడిమడక గ్రామంలో తన స్వగృహంలో అకాలంగా మృతి చెందారు. దీంతో మత్స్యకార కుటుంబాల్లోనూ, నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిరక్షరాస్యులైన మత్స్యకారుల అభివృద్ధికి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం శ్రీస్వామి వివేకానంద యూత్ అసోసియేషన్‌ను వెంకటరమణ స్థాపించారు. ఆ అసోసియేషన్ ద్వారా పేద మత్స్యకారులకు వస్త్రాలు పంపిణీ, ప్రభుత్వ పథకాలను మత్స్యకారులకు మంజూరయ్యేలా దరఖాస్తులు చేయించడం వంటి సేవలు అందించారు. ఆయన సేవలకు గుర్తింపుగా గ్రామ సర్పంచ్‌గా రెండుసార్లు ఎన్నికలలో ప్రజలు గెలిపించారు. పూడిమడక పంచాయతీ మహిళలకు రిజర్వేషన్ కావడంతో తన భార్య సుహాసినిని సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దించి ఆమెను గెలిపించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా, వైసిపి జిల్లా నాయకులుగా, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులుగా వెంకటరమణ పదవులు చేపట్టారు.

వెంకటరమణ (ఫైల్‌ఫొటో)

రాజకీయాలు అతీతంగా నివాళ్లు

చేపల వెంకటరమణ మరణించిన వార్త తెలియగానే జిల్లా నలుమూలల నుంచి రాజకీయాలకతీతంగా అనేకమంది పూడిమడకకు తరలివచ్చారు. అతని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ తదితరులు వెంకటరమణ మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీ, మత్స్యకార సంఘాల ప్రతినిధులు అనేకమంది తరలివచ్చి నివాళు లర్పించారు.

వాలీబాల్ బాల బాలికల జట్లు ఎంపిక

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనకాపల్లి దిబ్బవీధి సీతారామ దేవస్థానం కొబ్బరి తోటలో శాఫ్ వాలీబాల్ బాల బాలికల జట్ల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి జిల్లా నలుమూలల నుండి 50 మంది బాలురు, 16 మంది బాలికలు హాజరయ్యారు. వీరిలో బాలురు విభాగంలో 25 మందిని ఎంపిక చేసి ఈనెల 13 వరకు క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు. వీరిలో ఎంపిక చేసిన 12 మంది విశాఖలో ఈ నెల 16 నుంచి 20 వరకు జరుగు జోనల్ పోటీలలో పాల్గొంటారు. అక్కడ గెలుపొందిన జట్లు ఈ నెల 21 నుంచి 25 వరకు విజయవాడలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని శాఫ్ నుండి అనకాపల్లి వచ్చిన డిఎస్‌డిఓ ఎల్‌వి.రమణ తెలిపారు. ఈ జట్లకు కోచ్, మేనేజర్లుగా భీశెట్టి శ్రీనివాసరావు విల్లూరి ప్రసాద్ వ్యవహరిస్తారు. ఈ జట్ల ఎంపిక కార్యక్రమంలో కెఎన్‌వి సత్యనారాయణ, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు యల్లపు గోవిందా, పెంటకోట చిన్న, రాపేటి సీతారాం, ఆడారి హరి ప్రభాకర్, పీలా రమణారావు, బుద్ధ శివ, యల్లపు సత్యనారాయణ, దాడి భాస్కరరావు, మోటూరి నాగేశ్వరరావు, పిఈటిలు ఎస్‌వి నరసింహం, కెఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు. శనివారం బాలికల జట్టు ఎంపిక నిర్వహించనున్నట్టు ఎల్వి రమణ తెలిపారు.

ఎంపికైన వాలీబాల్ జట్టు

చెత్త తొలగించి మొక్కలు నాటుతున్న దృశ్యం

చెత్త సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్ : అనకాపల్లి పట్టణంలోని 83వ డివిజన్ పరిధి పాత 5వ వార్డు ఎఎంసి కాలనీలో చేపలు మార్కెట్ వద్ద చెత్త సమస్య పరిష్కారమైంది. గత ఐదేళ్లుగా పరిశుభ్రత చేయని ప్రభుత్వ స్థల సమస్యను స్థానిక ప్రజలు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు శుక్రవారం 83వ డివిజన్ కూటమి ఇన్‌ఛార్జులు బొద్దపు ప్రసాద్, మంగా ఈశ్వర్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ ఎస్.భానుచందర్ (అఖి) ఆధ్వర్యంలో జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. మళ్లీ చెత్త వేయకుండా అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పిట్ల రాజు, బొమ్మల దేవి, జీవీఎంసీ సిబ్బంది పృధ్వీ, ఎస్ఎస్.రవికుమార్, మాడుగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

15న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న అనకాపల్లి పట్టణం, అనకాపల్లి రూరల్, కసింకోట, మునగపాక మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ న్యాయవాది, అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి సిహెచ్ఎస్ఎస్ రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ్ మండపంలో ఆగస్టు 15 రోజున మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీకు హాజరయ్యే విద్యార్థులు డ్రాయింగ్‌కు సంబంధించి మెటీరియల్ తెచ్చుకోవాలన్నారు. ఎల్‌కెజి నుండి రెండో తరగతి వరకు విద్యార్థులు కమిటీ ఇచ్చిన చిత్రాలకు రంగులు వేయాలని, మూడో తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు తమకు ఇష్టమైన చిత్రాలు వేయవచ్చని, ఆరో తరగతి నుండి 8వ తరగతి వరకు, 9 నుండి 10వ తరగతి వరకు నాలుగు టీములుగా విభజించి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విజేతలకు అదే రోజున బహుమతులు అందజేస్తామన్నారు. ప్రముఖ చిత్రకారులు కళారత్న అవార్డు గ్రహీత సుంకర చలపతిరావుకు ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమం, ప్రముఖ చిత్రకారుల పెయింటింగ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

5న లా వర్సిటీ స్నాతకోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 8, 9, 10, 11, 12వ స్నాతకోత్సవాలు సెప్టెంబర్ 5న నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో ఆయా సంవత్సరాలలో లా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులందరూ స్నాతకొత్సవంలో డిగ్రీలు అందుకునేందుకు ఈ నెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

గ్రామాల్లో వరి నాట్లు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. వడ్డాది, బుచ్చయ్యపేట, రాజాం తదితర గ్రామాల్లో వ్యవసాయ మోటార్లు, చెరువుల్లో చేరిన నీటిని ఆధారంగా చేసుకుని వరి నాట్లు వేస్తున్నారు. వడ్డాది కస్పా పొలాల్లో పెద్దేరు నది నుండి వస్తున్న నీటి ద్వారా వరి ఉడుపులు చేస్తున్నారు.

వరినాట్లు వేస్తున్న రైతులు

క్షతగాత్రున్ని పరామర్శిస్తున్న పంచకర్ల వెంకటేశ్వరరావు

క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని జీవీఎంసీ పరిధి 88వ వార్డు నంగినారపాడు ఆజనగిరికి చెందిన జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ కుమారుడు ఇటీవల బైక్ ప్రమాదానికి గురై గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు అజనగిరి ఇందల వెంకటరమణ నివాసానికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. టెక్కలిపాలెం పంచాయితీ నాయనమ్మపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త గవర నాయుడు బాబు ఇటీవల యాక్సిడెంట్‌లో గాయపడిన విషయం తెలుసుకొని ఆయన ఇంటికి కూడా వెంకటేశ్వరరావ వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, దొడ్డి సూర్య ప్రకాశరావు, పల్లా రమణ, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

వాహనదారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల : వాహనదారులు నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ గంగరాజు అన్నారు. మండలంలోని జల్లూరు గ్రామం వద్ద శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని, మితిమీరిన వేగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ప్రాంతానికి ఇటువైపు అటువైపు వాహనాలు బార్లు తీరి నిలిచిపోవడం విశేషం.

నూకాంబిక ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. లక్ష్మి దేవి అవతారంలో ఉన్న నూకాంబిక అమ్మవారిని అనకాపల్లి టౌన్ సిఐ విజయ కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను, ధర్మకర్తలు పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కొడుకుల శ్రీకాంత్, కాండ్రేగుల రాజు, పీల హరి, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీలు ఏర్పాటు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది అరుంధతి కాలనీ, రెల్లివీధిలో కాలనీ వాసుల కోరిక మేరకు నాలుగు సిమెంట్ బెంచీ ఏర్పాటు చేశారు. వార్డు సభ్యుడు దొండా నరేష్ సొంత నిధులతో వీటిని ఏర్పాటు చేయగా, శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇంటి అప్పారావు, మాజీ ఎంపీటీసీ పేరమ్మ, హైస్కూల్ కమిటీ చైర్మన్ కోవెల వెంకటరమణ, టిడిపి సీనియర్ నేతలు మంచాల గోవింద, సయ్యపురెడ్డి మాధవరావు, తలారి శంకర్, ఎం.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీలు ప్రారంభిస్తున్న దృశ్యం

తల్లులకు తలనొప్పులు

- పరిష్కారం కాని తల్లికి వందనం ఫిర్యాదులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం అందక మండలంలోని వందలాది మంది ఇబ్బందులు పడుతున్నారు. అర్హత ఉన్నా పథకం అమలు కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్లు లేకపోయినా ఉన్నాయని, అదనపు విద్యుత్‌ను వినియోగిస్తున్నారని, హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో రెండు కుటుంబాలను ఒకే హౌస్ హోల్డ్‌లో మ్యాపింగ్ చేయడంతో అనేకమంది పథకాలకు దూరమవుతున్నారు. పథకం అమలు కాకపోవడంతో పలువురు లబ్ధిదారులు తమ సమస్యను పరిష్కారం చేయాలని ఫిర్యాదులు చేసినా పరిష్కారం కాలేదని వాపోతున్నారు. దిబ్బిడి గ్రామానికి చెందిన పెదిరెడ్ల మణికంఠ, బొట్ట వెంకటేష్ తదితరులు తమ పిల్లలకు రావలసిన పథకం అమలు కాలేదని వాపోయారు. గత ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో అనేక తప్పులు వల్ల అర్హత ఉన్నటువంటి అనేకమంది పథకాలకు దూరమవుతున్నారని వాపోయారు. ఒకటో తరగతి చదువుతున్న తన కుమార్తెకు కూడా తల్లికి వందనం పడలేదని చిన్ని సాయి తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని పథకాలను అమలు చేయాలని కోరుతున్నారు.

అర్హత ఉన్నా అమలు కాలేదు

నా కుమారుడు తక్షిల్ దిబ్బిడి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో జాయిన్ చేశాను. అర్హత ఉన్న పథకం అమలు కాలేదు. ప్రభుత్వం మాకు తల్లికి వందనం అమలు చేయాలి.

- పెదిరెడ్ల భవాని దిబ్బది

నా పేరుతో రాజమండ్రిలో విద్యుత్ మీటర్

నా కుమార్తె మహాలక్ష్మి, కుమారుడు రామ్ చరణ్ తేజ చదువుతున్నారు. కాని తల్లికి వందనం అమలు కాలేదు. అధికారులను సంప్రదించగా మీ పేరుతో రాజమండ్రిలో విద్యుత్ మీటర్లు ఉన్నాయని తెలిపారు. రాజమండ్రి వెళ్లి వాటిని సరి చేయించాను. కాని గ్రామ వార్డు సచివాలయం వెబ్సైట్లో అప్లోడ్ కాలేదు. ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో తల్లికి వందనం అందలేదు.

- చిన్ని అప్పారావు దిబ్బిడి గ్రామం

హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఒకే కుటుంబంగా పరిగణించారు

మా కుమార్తె వడ్డాది కేజీబీవీలో తొమ్మిదవ తరగతి చదువుతున్నది. నా భర్త నుండి వేరుపడి రేషన్ కార్డు కలిగి ఉన్నాను. నా భర్త పేరున కారు, ఎక్కువ విద్యుత్ వినియోగించడంతో నా కుమార్తెకు రావలసిన తల్లికి వందనం అమలు కాలేదు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఒకే కుటుంబంగా పరిగణించడంతో పథకానికి దూరమయ్యాం.

- మడగల నాగమణి, నేతవానిపాలెం

అన్నవరంలో గ్రావెల్ అక్రమ రవాణా

పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు

గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న ప్రాంతం

ప్రజాశక్తి-కోటవురట్ల : అన్నవరం గ్రామ కొండను అడ్డాగా చేసుకొని గ్రావెల్ అక్రమ దందా కొనసాగించేందుకు అక్రమార్కులు సిద్ధమయ్యారు. ఈ కొండ ప్రాంతంలో సర్వేనెంబర్ 259లో మాజీ సైనిక ఉద్యోగికి ఇచ్చిన నుండి భూమి నుండి గ్రావెల్ అక్రమ రవాణా చేసేందుకు సిద్ధం చేశారు. ప్రధాన రహదారిని అనుకుని సుమారు కిలోమీటర్ మేర బాటలు వేశారు. ఇదే సర్వే నెంబరులో గతంలో కూడా గ్రావెల్‌ను నాటి జగనన్న ప్రభుత్వంలో జగనన్న లేఅవుట్‌కు ప్రభుత్వానికి విక్రయించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇదే లేఅవుట్ పక్కన అనధికారికంగా గ్రావెల్ తరలించుకు పోయేందుకు సిద్ధమవుతున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎవరు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రావెల్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సమీప ప్రాంత రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

వీధుల్లో కుక్కల హల్‌చల్

భయబ్రాంతులకు గురవుతున్న పిల్లలు, మహిళలు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది, బంగారు మెట్ట గ్రామ వీధుల్లో కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి వీధిలో గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ఒంటరిగా పిల్లలు స్కూల్‌కి వెళ్ళాలన్నా, ట్యూషన్‌కి వెళ్ళాలన్నా భయబ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు కర్ర పట్టుకుని స్కూల్‌కి వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. మహిళలు బజార్‌కి పోవాలన్నా కూడా భయాందోళన చెందుతున్నారు. చీకటి పడితే రోడ్డుపైకి రావడానికి కూడా ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో ఉన్న వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గుంపుగా ఉన్న వీధి కుక్కలు

పి4 హ్యాండ్ బుక్ సూచనలు పాటిస్తున్నాం

ప్రజాశక్తి-అనకాపల్లి : పి-4 హేండ్ బుక్‌లోని సూచనలను పాటిస్తూ అందిరికీ అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పి 4, ఎరువులు, డాక్యుమెంటేషన్ అప్ లోడ్, జిల్లాల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. అనకాపల్లి కలెక్టరేట్ నుండి పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసెస్మెంట్ సర్వే ప్రక్రియను త్వరతిగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి సిపిఓ జి.రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, డిఆర్డిఎ పిడి శచీదేవి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావుకు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని శ్రీబంగారు తల్లి సేవా సమితి వ్యవస్థాపకులు సింగంపల్లి వెంకటరావు చేస్తున్న సేవలకు గుర్తింపుగా డే స్ప్రింగ్ దెయోలాజికల్ యూనివర్సిటీ టెక్సస్‌లో ఆయనకు హైదరాబాద్, అబిడ్స్ సూర్య లాక్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా వెంకటరావును సంఘ సభ్యులు, అభిమానులు అభినందించారు. వెంకటరావు రెండు దశాబ్దాలుగా అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు చేస్తున్నారు.

అర్ధరాత్రి విద్యుత్ కోతలు

అవస్థలు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో వారం, పది రోజులుగా విద్యుత్ కోతలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో ప్రతిరోజు రెండు నుంచి మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సరైన పారిశుధ్య నిర్వహణ లేక దోమల విపరీతంగా పెరిగిపోయాయి. పలు గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రి 12 గంటల నుండి రెండు మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. దీంతో నిద్రకు భంగం కలుగుతోంది. మండలంలో రాజాం, పోలేపల్లి, వడ్డాది విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. ఈ సబ్ స్టేషన్లో ద్వారా మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి విద్యుత్ కోతలను ప్రకటించలేదు. కానీ మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అర్ధరాత్రి విద్యుత్ కోతలు ఆపాలని కోరుతున్నారు.

ఘనంగా తోట నగేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పాయకరావుపేట : జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పాయకరావుపేటలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. టిడిపి, జనసేన, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్రపటాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు.

ఒడిశా గవర్నర్ హరిబాబుకు సత్కారం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం రన్5 హోటల్‌లో ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబుకు శుక్రవారం రాష్ట్ర బీజేపీ నాయకులు పొన్నగంటి అప్పారావు సన్మానం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం, వేంపాడు దగ్గర, భారతి కన్వెషన్ హాల్ ప్రారంభోత్సవానికి హరిబాబు వెళ్తూ మార్గం మధ్యలో బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి అప్పారావు ఆహ్వానం మేరకు రన్ వే5 హోటల్‌కు వచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అప్పికొండ అప్పారావు, పంచాడ గంగరాజు, మునభర్తి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

కంభంపాటి హరిబాబును సత్కరిస్తున్న దృశ్యం

పండగ రోజూ దళిత రైతుల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :మాకవరపాలెం మండలం జి.కోడూరులో క్వారీ రద్దు చేయాలని 17వ రోజులుగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. శ్రావణ శుక్రవారం పండగ రోజు కూడా దళిత మహిళలు, రైతులు నిరసనలో పాల్గొన్నారు.ఇన్ని రోజులుగా దళితులు నిరసన చేస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధుల్లోనూ అధికారులలనూ కనీసం స్పందన లేదని ప్రజా సంఘాల నేతలు తెలిపారు. పండగ పూట కూడా పస్తులు ఉండి నిరసన తెలియజేస్తూ దళిత రైతులు గోడును వెల్లబుచ్చారు. అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా దళితుల పట్ల ఇంత కఠినంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలియ లేదన్నారు. ఈ దీక్షకు సిపిఐ మాకవరపాలెం మండలం సెక్రెటరీ తాతబ్బాయి సంఘీభావం ప్రకటించారు.

అల్లూరి విగ్రహానికి వినతి

నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి.కోడూరు దళిత రైతుల నిరాహార దీక్ష సందర్భంగా పెద్ద బొడ్డేపల్లి వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి తమ గోడును చెప్పుకుంటూ వినతి పత్రాన్ని అందించారు. మైనింగ్ మాఫియాని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డిఓ కార్యాలయం నుండి శ్రీ కన్య కూడలి మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీగా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. మైనింగ్ మాఫియా దళితుల భూములను క్వారీ పేరుతో దోచుకుంటున్నారని, రైతుల జీవనాధారాన్ని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ మాఫియాను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బత్తు రమణ, వైసీపీ నాయకులు మట్ల చంటిబాబు, సీపీఎం నాయకులు చిరంజీవి, రైతులు అప్పారావు, పెంటయ్య, కళ్యాణ్, లోవరాజు,వంశీ, పెద్దలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

దీక్షలో మాట్లాడుతున్న తాతబ్బాయి

వైసిపి నేతలు తీరు మార్చుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : యావత్ రాష్ట్రమంతా మంచి పాలన కోరుకున్నారని టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమికి ఐదు సంవత్సరాలు పాలించాలని ప్రజలు ఇచ్చిన తీర్పుని వైసిపి నేతలు గౌరవించాలన్నారు. వైసిపి నేతలకు జైలు అలవాటైపోయిందని, ఎప్పుడు పడితే అప్పుడు జైలుకు వెళ్లి వచ్చేస్తామని వైసిపి నాయకులు అనుకుంటున్నారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసి దర్జాగా వెళ్లిపోయిన చరిత్ర వైసిపి పార్టీ వాళ్లకు ఉందన్నారు. వైసిపి నాయకుడు కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యలు, ఆయన తీరు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకొనలే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలను ఉద్ధరిస్తాం ,ఎస్సిలను ఉద్ధరిస్తాం అనే మాయమాటలు చెప్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని కరుణాకర్‌రెడ్డి లాంటి వారి మీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కనీసం ఇకనైనా వైసిపి నేతలు ప్రజల మనసు తెలుసుకొని ప్రవర్తించాలని హితవు పలికారు.

శంకుస్థాపన చేస్తున్న రాజేష్

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని చోద్యం పంచాయతీకి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.60లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాబార్డ్ ప్రాజెక్ట్ స్పెషల్ కాంపౌండ్ ద్వారా ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రోడ్డు పనులు చోద్యం జంక్షన్ నుంచి హైస్కూల్ వరకు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, డిఈ రుత్తల సత్యనారాయణ, చోద్యం మాజీ సర్పంచ్ ఆదపురెడ్డి ప్రభాకర్, చోద్యం టీడీపీ పార్టీ అధ్యక్షులు అడిగర్ల సోమినాయుడు పాల్గొన్నారు.

పిచికారీ చేస్తున్న సిబ్బంది

దోమల మందు పిచికారీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏఎల్.పురం మేజర్ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీలోని అన్ని వీధుల్లో దోమల నివారణకు మందును పిచికారీ చేశారు. సర్పంచ్ లోచల సుజాత, కార్యదర్శి కే.శ్రీనివాసరావు ఈ పనులను పర్యవేక్షించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామస్థులు పలు జాగ్రత్తలు పాటించాలని, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు.

12న రావికమతం మండల సమావేశం

ప్రజాశక్తి- రావికమతం:ఈ నెల 12న రావికమతం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీతారామ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న మధ్యాహ్నం రెండు గంటలకు రావికమతం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన తెలిపారు. సమావేశానికి ఎవరైనా డుమ్మా కొడితే అటువంటి వారిపై తగు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డీకే అబీన గురువారం గుంటూరు ఉద్యోగ నిమిత్తం శిక్షణ తీసుకునే సమయంలో ఆ రాత్రి హఠాత్తుగా గుండె పోటు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.శుక్రవారం ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, ఉమ్మడి జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ సీఈఓ వర్మ తోటి సిబ్బంది నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.జీవో నెంబర్ 90, 36 ప్రకారం అభిన కుమారుడికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు.దహన ఖర్చుల కింద 15000 ఇస్తున్నట్లు సీఈఓ వర్మ తెలిపారు.

హోం మంత్రి అనిత నిధులతో..

శానిటరీ న్యాప్కిన్ మిషన్ల ఏర్పాటు

ప్రజాశక్తి -నక్కపల్లి:రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కుమార్తె రేష్మిత శ్రీ పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలోని బాలికల విద్యాలయాల్లో అత్యాధునిక శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేశారని తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. నక్కపల్లిలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి వెంకటేష్ మాట్లాడుతూ, హెూం మంత్రి అనిత 5 లక్షల 20వేల రూపాయల సొంత ఖర్చుతో నక్కపల్లి లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల (నక్కపల్లి), రాజుపేట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, పెదగుమ్ములూరులో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెర్ఫ్యూమ్ సంస్థ రూపొందించిన శానిటరీ న్యాప్కిన్ వెండింగ్ మిషన్లు దేశంలోనే మొదటిసారిగా జి ఎస్ ఎం ట్రాకింగ్ సాంకేతికతతో అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సాంకేతికత ద్వారా పరికరాల వినియోగం, నిల్వ స్థితి, నిర్వహణను రియల్ టైమ్‌లో పర్యవేక్షించవచ్చు. ఇది విద్యార్థులకు మరింత సమర్థవంతమైన ఆరోగ్య పరిరక్షణ సదుపాయాలు అందించడంలో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, నాయకులు కురందాసు నూకరాజు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేష్

వ్యాపారుల నుంచి సెస్ వసూలు చేయాలి

- ఎమ్మెల్యే బండారు -ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- మాడుగుల:వ్యవసాయ ఉత్పత్తి వ్యాపారాలు సాగించే ప్రతి ఒక్క వ్యాపారి మార్కెట్ కమిటీకి సెస్ చార్జీలు చెల్లించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు పండించే పల సాయాలకు గిట్టుబాటు ధర లభించకపోతే వాటిని నిల్వ చేసేందుకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన నిర్మాణం ప్రహరీ గోడకి సంబంధించి 65 రూపాయల లక్షలు నిధులు అవసరమని, ఇందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో సిబ్బంది కొరత ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకున్న వెళ్లి సమస్య తీరుస్తామని తెలిపారు. ఏజెన్సీ ముఖద్వారం అయినా తాటిపర్తి గరికబంధ మధ్యలో చెక్ పోస్ట్ ని ఏర్పాటు చేసి సెస్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించారు. సెస్ చార్జీల ద్వారా ప్రభుత్వానికి రాబడి వచ్చినప్పుడే ప్రభుత్వం నుండి నిధులు మంజూరై వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని తెలిపారు.

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దాలిబోయిన రామ గోవింద్, ఎంపీపీ రాజారామ్, జడ్పిటిసి కిముడు రవణమ్మ, సర్పంచ్ ఎడ్ల కళావతి, కిలపర్తి భాస్కరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు, ఛైర్మన్ తాతయ్యబాబు

రాఖీ కళారూపం

సూక్ష్మ కళాకారుని ప్రతిభ

-చెక్కపై ఆకర్షణీయంగా రాఖీ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని చిన దొడ్డుగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, కార్పెంటర్ దార్ల రవి శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సూక్ష్మ కళతో సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపాడు .చెక్క తో రాఖీ ని చెక్కి తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు.

నిరుపయోగంగా ఉన్న వృథాగా పౌర సరఫరాల గోదాం

వృథాగా పౌర సరఫరాల గోదాం

ప్రజాశక్తి-రావికమతం: మండలంలో గర్నికం అగ్నిమాపక కేంద్రం సమీపంలో పౌరసరఫరాల శాఖ గోదాం నిర్మాణం పూర్తి చేసి ఏండ్లు గడుస్తున్నప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. రావికమతం, బుచ్చయ్యపేట మండలాలకు సంబంధించి రావికమతం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్సీ స్టాక్ పాయింట్ గత 30 ఏళ్ల క్రితం నుంచి రావికమతం మండల పరిషత్ ఆవరణలోనే ఉంది. ఈ రెండు మండలాలకు సంబంధించిన రేషన్ సరుకులు రావికమతం ఎమ్మెల్సీ పాయింట్కు చేరుకున్న తర్వాత ఇక్కడ నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఈ రెండు మండలాల్లో ఉన్న రేషన్ డిపోలకు సరుకులను తరలించడం జరుగుతుంది. మండల పరిషత్ ఆవరణలో ఉన్న గిడ్డంగి శిథిలావస్థకు చేరుకుంది.

మండల కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ భవనం, విద్యాశాఖ, వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ ,భవిత, ఆర్డబ్ల్యూఎస్, మొదలగు కార్యాలయాలు తోపాటు ఎమ్మెల్సీ పాయింట్ కూడా అక్కడే ఉంది. చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మండల పరిషత్ ఆవరణ తయారు కావడం, బియ్యం బస్తాలు ఒక వాహనం నుంచి వేరే వాహనానికి, గిడ్డంగిలో నుంచి తరలించేటప్పుడు కిందపడిన రైసు తడుస్తుంది. శాశ్వత గిడ్డంగి నిర్మించేందుకు రెండు ఏళ్ల క్రితం ప్రత్యేక నిధులు కేటాయించి గిడ్డంగి నిర్మాణాన్ని కూడా గర్నికం ఫైర్ స్టేషన్ సమీపంలో నిర్మాణం పూర్తి చేశారు. నేటికీ ఇక్కడి నుంచి అక్కడకు తరలించకపోవడం విశేషం. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి ఎమ్మెల్సీ పాయింటును మండల కేంద్రం నుంచి నూతన భవనానికి తరలించాలని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభానికి నోచని అంగన్‌వాడీ భవనం

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అంగన్‌వాడీ భవనం ప్రారంభం కాక అద్దె భవనంలోనే అంగన్వాడి కేంద్రం నిర్వహణ జరుగుతుంది. లక్షలు వెచ్చించి కొత్త భవనాన్ని నిర్మించారు. కానీ సంవత్సరాలు గడుసున్నా అంగన్‌వాడీ భవనం మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. అద్దె భవనంలోనే అంగన్వాడి నిర్వహణ జరుగుతుంది.కనీసం చిన్నారులు ఆడుకోవడానికి ఆట స్థలం లేని పరిస్థితి నెలకొంది. దీంతో చిన్నారులు ఎలా చదువుకుంటారని స్థానికులు మండి పడుతున్నారు.అరకులోయ మండలం కేంద్రంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ శరభగుడలో అంగన్‌వాడీ భవనం లేక పోవడంతో ఓ ఇంటిని అద్దేకు తీసుకొని అంగన్వాడి కేంద్రం నిర్వహణ చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయినా అద్దె భవనంలోనే కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు.

నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను..

ఐదో షెడ్యూల్లో చేర్చాలి

ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి

ప్రజాశక్తి -మాడుగుల: నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్లో చేర్చడమే నిజమైన ఆదివాసి దినోత్సవం అని నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మాడుగుల మండలంలో శంకరం పంచాయతీలో తాడివలస రాయిపణుకు వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ, ఐదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దశగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 320 ఆదివాసి గిరిజన గ్రామాలను ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని డిమాండ్ చేసారు. షెడ్యూల్డ్ ఏరియాలో కలపనందున ఇక్కడ నివసిస్తున్న ఆదివాసీల భూములకు, అడవులకు రక్షణ లేదన్నారు. గిరిజనేతర పెత్తందారులు మైనింగ్ మాఫియా మధ్య ఆదివాసీలు నలిగి పోతున్నారని తెలిపారు. ఐటీడీఏ అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆదివాసి గ్రామాల్లో విద్య,వైద్యం,ఉపాధి, మంచినీరు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యలు పరిష్కారం చేయాలని, అప్పుడే నాన్ షెడ్యూల్ ఆదివాసిలకు నిజమైన ఆదివాసీ దినోత్సవ మని తెలిపారు. దీనికి గిరిజనులంతా కలిసికట్టుగా పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల హక్కులపై దాడులు జరుగుతున్నాయని, వీటిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు ఆదివాసీలు ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ, సోమల నరసింహమూర్తి, సిదరి ఈశ్వరరావు, గోట్టూరి అప్పారావు, కన్నారావు గిరిజనులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహమూర్తి

సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

-ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-మాడుగుల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విమాడుగుల మండలం తాటిపర్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేపట్టడానికి అనకాపల్లి జిల్లా పోలీసులు పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం ఆర్డీవో శ్రీ వి.వి. రమణలు హెలిప్యాడ్ ప్రదేశం, కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక సదుపాయాలు, బారికేడింగ్, వైద్య సేవలు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నియంత్రణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. తాటిపర్తి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ హెలిప్యాడ్, రహదారి మార్గాలు, ఇతర ముఖ్య ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్ ఆఫీసర్ ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న ఎస్‌పి

సిపిఎం బలోపేతానికి సూర్యనారాయణ కృషి

11వ వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఏజెన్సీలో సిపిఎం బలోపేతానికి కామ్రేడ్ ఎం.సూర్యనారాయణ చేసిన కృషి మరువలేనిదని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎం.సూర్యనారాయణ 11వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా సూర్యనారాయణ చిత్రపటానికి ఎం.వి.ఎస్.శర్మ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శర్మ మాట్లాడుతూ సూర్యనారాయణ విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ నేతగా ఎదిగి పేదల పక్షాన నిలిచి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఉద్యమ ప్రారంభంలో జిల్లాలో దళిత పేటల్లో ఉన్న వివక్ష రూపాలపై తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. పార్టీ పూర్తికాలం కార్యకర్తగా ఏజెన్సీలో బాధ్యతలు అప్పగిస్తే ఎన్నో కష్టాలకోర్చి దాదాపు 15 ఏళ్లు అక్కడ ఉద్యమ నిర్మాణంలో కీలకభూమిక వహించారని చెప్పారు. సిపిఎంను ఏజెన్సీ ప్రాంతంలో గ్రామ గ్రామానికి తీసుకెళ్ళడంలో ఆయన ఎంతో శ్రమించారన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ దేశంలో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, కార్మిక చట్టాల్లో జరుగుతున్న మార్పులు, వన్యప్రాణ సంరక్షణ పేరుతో గిరిజన ప్రజలను కొండల నుండి గెంటివేయాలని జరుగుతున్న కుట్రల నేపథ్యంలో సూర్య నారాయణ లేకపోవడం కమ్యూనిస్టు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఏ ఆశయం కోసం కృషి చేశారో దాని సాధన కోసం మనం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, పార్టీ నాయకులు వివి.శ్రీనివాసరావు, జి.నాయనబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శర్మ, లోకనాథం తదితరులు

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు శ్రీప్రకాష్ విద్యార్థులు

ప్రజాశక్తి-పాయకరావుపేట : వారణాసిలోని అతులానంద్ కాన్వెంట్ స్కూల్‌లో సెప్టెంబర్ 10 నుండి 13వరకు జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల విద్యార్థులు ఎంపికయ్యారు. నెల్లూరులోని అక్షర విద్యాలయంలో జరిగిన సిబిఎస్ఇ క్లస్టర్-7 అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు అండర్-19 విభాగంలో జావలిన్‌త్రో పోటీలో ఆదిత్యకుమార్, 400 మీటర్ల పరుగుల పోటీలో ఆదిత్యకుమార్, జయసత్య, సునీల్ కుమార్, సత్య పవన్, దుర్గాప్రసాద్, 4X 400 రిలే పరుగు పోటీలో ఎం కేశవ్ కుమార్, బాలుర అండర్ -14 విభాగంలో 400 మీటర్ల పరుగుల పోటీలో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అలాగే అండర్ -19 బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగుల పోటీల్లో జయ సత్యకుమార్, అండర్-14 బాలుర విభాగంలో ఎం కేశవ్ కుమార్ 600 మీటర్ల పరుగుల పోటీల్లో ఈసన్ లాంగ్ జంప్ పోటీలో కాంస్య పతకాలు గెలుచుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అపర్ణ, కోచ్‌లు చిన్నా, శ్రీరామాంజనేయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో శ్రీప్రకాష్ యాజమాన్య ప్రతినిధులు